BHARATH SAMACHAR DIGITAL

25, సెప్టెంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

హోంగార్డ్స్ సంక్షేమంపై దృష్టి



భారత్ సమాచార్, మహబూబ్ నగర్ జిల్లా: పోలీస్ విభాగంలోని హోంగార్డ్ ఆఫీసర్లకు జిల్లా ఎస్పీ డి. జానకి గురువారం రెయిన్ కోట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు జిల్లా పోలీస్ విభాగంలో ఒక కీలక భాగమని, ప్రజా భద్రత కోసం వారు వర్షం, ఎండ, పండుగలు, ప్రత్యేక బందోబస్తు సందర్భాల్లోనూ నిరంతరం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వారి ఆరోగ్యం, సంక్షేమంపై పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని తెలిపారు.అలాగే హోంగార్డుల సౌకర్యాలు, భద్రత, భవిష్యత్తు కోసం ప్రభుత్వం, పోలీస్ డిపార్ట్‌మెంట్ కట్టుబడి ఉన్నాయని, అవసరమైన సదుపాయాలు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. హోంగార్డులు ధైర్యంగా, నిబద్ధతతో పని చేస్తేనే పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ కృష్ణయ్య, హోంగార్డ్స్ ఆర్.ఐ.నగేష్ పాల్గొన్నారు.

మరిన్ని కథనాలు:

© 2025 Bharath Samachar